తాళం పగులగొట్టి.. చోరీ చేసి..

పోతారంలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేసిన పోలీసులు

సారంగాపూర్, ఏప్రిల్ 9 : మండలంలోని పోతారంలో సోమవారం రాత్రి ఒక ఇంటి తాళం పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం, బీర్‌పూర్ మండలంలోని తుం గూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల మల్లేశ్ మండలంలోని పోతారం గ్రామంలో ప్రైవేట్ ఆర్ఎంపీగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. సోమవారం రాత్రి బంధువుల ఇంట్లో శుభకార్యానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. మంగళవారం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోలోని బీరువాలో ఉన్న తులం బంగారం, బంగారు రింగులు, రూ.6వేలు నగదు దొంగిలించినట్లు గుర్తించారు. దీంతో బాధితుడు మల్లేశ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీంతో తనిఖీలు చేసి, విచారణ చేపడుతున్నారు. బాధితుడు ఉయ్యాల మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'పుష్ప-2'లో మల్యాల యువకులు

పుష్ప-2 సినిమా సూటింగ్ స్పాట్‌లో మల్యాల యువకులు

మల్యాల, ఏప్రిల్ 9 : పుష్ప-2 సినిమాలో మల్యాల మండలానికి చెందిన పలువురు యువకులు పులి వేషధారణలో కనిపించనున్నారు. మల్యాలలో మొహర్రం పండుగ నేపథ్యంలో గ్రా మ యువకులు వేసే పులి వేషధారణను చూసిన సినిమా ప్రొడక్షన్ బృందం సినిమాలో అవకాశం కల్పించారు. 14 కళారంగాల వారికి ఆహ్వానం పలుకగా, వాటిలో మల్యాలకు చెందిన 15 మంది యువకులకు పాటలో పులి వేషధారణలో నృత్యాలు చేసే అవకాశం లభించింది. మల్యాలకు చెందిన గడ్డం సంపత్ నేతృత్వంలో పదిహేను మంది 45 రోజులపాటు పాట చిత్రీకరణలో పాల్గొని, ఇటీవలే స్వగ్రామానికి వచ్చినట్లు సంపత్ తెలిపారు.

అంజన్న అన్నదాన సత్రానికి రూ.లక్ష విరాళం

మల్యాల, ఏప్రిల్ 9 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలోని నిత్యాన్నదాన నిధికి హైదరాబాద్‌కు చెందిన కాచెట్టి మనోహర్ రూ.లక్ష విరాళాన్ని అందజేసినట్లు ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య తెలిపారు. అన్నదాన సత్రం ఇన్‌చార్జి రాజేందర్‌రెడ్డి దాత నగదును అందజేయగా, రశీదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ సంపత్, లక్ష్మీరాజం, ధర్మేందర్‌లున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

CHANGE OF NAME

★I, SIRIPURAPU PRASAD, R/o. 1-132, Gopalraopet, Ramadugu, Karimnagar, TS, Have changed my name as SIRIPURAM PRASAD, S/o. SATHYANARAYANA
NT-328448

★I, KANKANALA PRABHAKAR, R/o. 5-53/1, Ghanmukla, Veenavanka, karimnagar, TS, Have changed my name as KANKANALA PRABHAKAR REDDY, S/o. KANKANALA MALLA REDDY
NT-328448

★I, KANKANALA MALLAIAH, R/o. 1-84, Ellandhakunta, Karimnagar, TS. changed my name as KANKANALA MALLA REDDY, S/o. RAJAPAPAIAH
NT-328448

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నూతన కార్యవర్గం

మారుతీనగర్, ఏప్రిల్ 9 : మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ సాయిదత్త పిరమిడ్ ధ్యాన కేంద్రం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నారోజు రమాదేవి, ఉపాధ్యక్షులుగా విమలమ్మ, కార్యదర్శిగా గుర్రం శ్రీనివాస్, ఉపకార్యదర్శి అంతయ్య, కోశాధికారిగా గుంటుక సురేష్, భారతితో పాటు కమిటీ సభ్యులుగా పది మందిని ఎన్నుకున్నారు. ధ్యాన సేవా కార్యక్రమాలను గ్రామ గ్రామాన విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు అధ్యక్షురాలు నారోజు రమాదేవి పేర్కొన్నారు.

బెల్టుషాపులపై పోలీసుల దాడి

కథలాపూర్, ఏప్రిల్ 9 : మండలంలోని దూలూర్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్టుషాపుపై మంగళవారం పోలీసులు దాడులు చేశారు. గ్రామానికి చెందిన పిడుగు పెద్దగంగారెడ్డి అక్రమంగా మద్యం బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నట్లు తెలియడంతో తనిఖీ చేసినట్లు పోలీసులు తెలిపారు. బెల్ట్‌షాపులో ఉన్న రూ.14 వేలు విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులు పిడుగు పెద్దగంగారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

ఒకరి అనుమానాస్పద మృతి

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 9 : మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అబ్దుల్ రహీం అలియాస్ రాయబోసు (45) సోమవారం అర్ధరాత్రి అనుమానాస్పదంగా మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన అబ్దుల్ రహీం వెంకటాపూర్ క్రాస్ రోడ్డులోని ఒక ఇంటి ఆవరణలో అర్ధరాత్రి అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నాడు. తన కొడుకు రహీంను హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ తల్లి రాజ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ కిరణ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మల్యాల : కొండగట్టు అంజన్న ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న ఆలయ ప్రధాన అర్చకుడు జితేంద్రప్రసాద్

మెట్‌పల్లి : పచ్చడి పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

ఘనంగా ఉగాది వేడుకలు

జగిత్యాల టౌన్/మెట్‌పల్లి/కోరుట్ల రూరల్/మేడిపల్లి/ కథలాపూర్/ పెగడపల్లి/కోరుట్ల/వెల్గటూర్/మల్యాల/సారంగాపూర్/ ఏప్రిల్ 9 : జిల్లాలోని మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో క్రోది నామ సంవత్సర (ఉగాది) వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ఉగాది పచ్చడిని భక్తులకు పంపిణీ చేశారు. వివిధ కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకున్నారు. ఆలయాల్లో వేదపండితులు పంచాగ శ్రవణాన్ని భక్తులకు వినిపించారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు, నాయకులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో చిన్నారులకు అమ్మమ్మలు, నానమ్మలు కుడుకల పేర్లు, చెక్కరి బిల్లల పేర్లు మెడలో వేయగా, చిన్నారులు సందడి చేశారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఉగాది సంబురాలు నిర్వహించారు. మున్నూరుకాపు సంఘ భవనంలో మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం అధ్యక్షుడు దీటి అంజయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి జంగిలి రవి ఆధ్వర్యంలో ఉగాది సంబురాలు నిర్వహించగా, ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి హాజరయ్యారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఉగాదిని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయ ప్రాంగణంలో క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవనాన్ని ఆలయ అర్చకుడు జితేంద్రప్రసాద్ శ్రోతలకు వినిపించారు. ఇక్కడ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆలయ స్థానాచార్యులు కపిందర్, అర్చకులు రామకృష్ణ, రంగన్న, చిరంజీవి, ఏఈవో అంజయ్య, పర్యవేక్షకుడు సునీల్, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన షడ్రుచుల పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేతుల మీదుగా ప్రారంభించారు. మార్కండేయ మందిరంలో నూతన పంచాంగ శ్రావణం, ఉగాది పచ్చడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మనుమయ సంఘం పులిమామిడి చంద్రయ్య, నాయకులు మురళి, వెంకటస్వామి, పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, భీమ్‌గల్ ఎంపీడీవో సంతోష్‌కుమార్, నాయకులు సాంబారి ప్రభాకర్, బీమనాతి సత్యనారాయణ, మర్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కోనేరులో నీటి తొలగింపు

ఆలయ కోనేరును శుభ్రం చేస్తున్న సిబ్బంది

సారంగాపూర్, ఏప్రిల్ 9 : బీర్‌పూర్ మండల కేంద్రం శివారులోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కోనేరు అపరిశుభ్రంగా మారడంతో మంగళవారం ఆలయ సిబ్బంది కోనేరులో ఉన్న నీటిని తొలగించి శుభ్రం చేశారు. పూర్తిగా ఎండిన తర్వాత మళ్లి నీటిని నింపనున్నట్లు ఆలయ సిబ్బంది పేర్కొన్నారు.

మతాల పేరిట చీల్చడమే బీజేపీ మ్యానిఫెస్టో

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

మాట్లాడుతున్న జీవన్ రెడ్డి

జగిత్యాల, ఏప్రిల్ 9 : సమాజాన్ని కుల, మతాల పేరిట చీల్చడమే బీజేపీ మ్యానిఫెస్టో అని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని ఇందిరా భవన్‌లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి జీవన్ రెడ్డి ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి జీవన్ రెడ్డి మాట్లాడారు. మోడీ పాలనలో ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేలా రూ.72 వేల కోట్ల నుంచి రూ.60 వేల కోట్లకు తగ్గించారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం చేసి, అమ్మకానికి పెడుతున్నారన్నారు. బీజేపీ గెలిస్తే, రిజర్వేషన్లు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. రిజర్వేషన్ కోసం కుల గణన చేపట్టడం హిందూ వ్యతిరేకమా అని పేర్కొన్నారు. సమాజాన్ని కుల, మతాల పేరిట చీల్చేవిధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, తాటిపర్తి విజయలక్ష్మి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో వర్గపోరు !

- పోటాపోటీగా కిసాన్ సెల్ పదవులు
- ఒకే మండలానికి చెందిన ఇద్దరికి అవకాశం

మెట్‌పల్లి, ఏప్రిల్ 9: లోకసభ ఎన్నికల నేపథ్యంలో కోరుట్ల నియోజకవర్గంలో వర్గపోరుతో కాంగ్రెస్ సతమవుతోంది. ఎన్నికలు సమీపిస్తుండగా నేతల మధ్య ఐక్యత లేకపోవడం ఆ పార్టీ శ్రేణులను కలవరపెడుతున్నది. ఇటీవల శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమి చెందిన జువ్వాడి నర్సింగరావు నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. మరోవైపు మంత్రి శ్రీధర్‌బాబుకు అత్యంత సన్నిహితుడిగా చెబుతున్న కల్వకుంట్ల సుజిత్‌రావు తెలంగాణ రాష్ట్ర పీసీసీ డెలిగేట్ సభ్యుడిగా ఉన్నారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా టికెట్ విషయంలో ఈ ఇద్దరి నాయకుల మధ్య ఏర్పడిన విభేదాలు సమసిపోవడం లేదు. ఎవరికి వారే తమ వర్గాలతో ముందుకు వెళ్తున్నారు. ఇటీవల అభివృద్ధి నిధులకు సంబంధించి మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను సైతం తమ అనుచరగణాలకు పంపిణీ చేసుకోవడం గమనార్హం. గత నెల 5న ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ సందర్శనకు వచ్చిన సభా సంఘం చైర్మన్, మంత్రి శ్రీధర్‌బాబు పర్యటనలోనూ వర్గవిభేదాలు బయటపడ్డాయి. పోటాపోటీగా ఫ్లెక్సీలు కట్టడం, మంత్రి సైతం సుజిత్‌రావుకే తన పర్యటనలో ఎక్కువ ప్రాధాన్యతను కల్పించారనే విమర్శలు జువ్వాడి వర్గం నుంచి వినిపించాయి. ఇదిలా ఉండగా మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన వాకిటి సత్యంరెడ్డి కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడిగా ఉన్నారు. సత్యంరెడ్డికి కొంత కాలంగా జువ్వాడితో పొసగడం లేదు. కొంత కాలంగా సుజిత్‌రావుతో సన్నిహితంగా మెలుగుతున్నారు. ఈ క్రమంలో రెండ్రోజుల కిందట జువ్వాడి నర్సింగరావు తనకు అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా చెప్పుకోబడే మల్లాపూర్ మండల జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎల్లాల జలపతిరెడ్డికి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్ష పదవిని ఇప్పించుకోగా, తానేమి తక్కువ కాదనే సంకేతం ఇచ్చేలా సత్యంరెడ్డి మరుసటి రోజే ఏకంగా కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమితులు అయ్యారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావుకు పత్రిక ప్రకటనలో తన కృతజ్ఞతలు తెలుపడం చర్చనీయంశంగా మారింది. రెండు వర్గాల మధ్య ఆదిపత్య పోరు ఒక వైపు, మరో వైపు ఒకే మండలం నుంచి ఒకరిని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా మరొకరిని రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమించడంపై నియోజకవర్గంలోని మిగతా మండలాలకు చెందిన పలువురి నాయకుల్లో కొంత అసంతృప్తి నెలకొన్నట్లు సమాచారం. అధికారిక పదవులు కాకపోయినా, పార్టీ అనుబంధ విభాగం పదవులైనా కనీసం మండలానికి ఒకరికి చొప్పున ఇస్తే బాగుండేదనే వాదనలు వినిపిస్తున్నాయి.

కోనరావుపేట మండలం హనుమాన్‌తండాలో రోడ్డుపై పోసిన ధాన్యపు రాశులు

రోడ్లపైనే ధాన్యం

- తరుచూ ప్రమాదాలు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

పలు గ్రామాల్లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభం కాగా, రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నారు. ప్రభుత్వం పలుచోట్ల కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, సరైన ఖాళీ స్థలం లేకపోవడంతో అన్నదాతలు పంటను విక్రయించుకొనేందుకు ఇబ్బందిగా పడుతున్నారు. రెండు వరుసల రహదారికి ఓ వైపు ధాన్యం పోసి ఆరబెడుతున్నారు. ఇరుకైన రోడ్డులో వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సమయంలో, రాత్రి వేళలో ధాన్యపు రాశులతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మరిమడ్ల పరిధిలో హమ్మదూ షన్‌పల్లె, తాటిపల్లె గ్రామాల మధ్యలో రోడ్డుపై పోసిన ధాన్యం కుప్పలను గమనించక ఓ వాహనదారుడు గాయపడ్డాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై ధాన్యం పోయకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు. - కోనరావుపేట, ఏప్రిల్ 9

ఘనంగా అక్కపెల్లి జాతర

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 9: మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ఉగాదిని పురస్కరించుకొని మంగళవారం అక్కపెల్లి (లక్ష్మీనృసింహ స్వామి) జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి, గౌరీ, మృత్యుంజయ, లక్ష్మీ నృసింహ స్వామి దండక పారాయణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య లక్ష్మీనృసింహ స్వామి కల్యాణోత్సవాన్ని జరిపారు. ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా స్వామి వారి రథాన్ని ఊరేగించగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజ హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ ఎంపీపీ సాయిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత , కాంగ్రెస్ నాయకుడు కృష్ణారావు, చిన్నగంగారాం, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్: వెల్లుల్లలో స్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఆర్థిక సహాయం అందజేత

నాగులపేటలో నగదు అందజేస్తున్న మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 9 : మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన సంగెం అరుణ కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతున్నది. నిరుపేద కుటుంబ కావడంతో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బూసం సతీశ్ ఆధ్వర్యంలో విరాళాలను సేకరించి రూ.17011 నగదును బాధితురాలి కుమారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్కం రాజేశ్‌కుమార్, నాయకులు ప్రవీణ్, సంపత్, శ్రీకాంత్, గంగాధర్, నరేశ్, భద్రయ్య పాల్గొన్నారు.

డెయిరీ ఉత్పత్తిదారుల సంఘ కార్యాలయం ప్రారంభం

పెగడపల్లిలో డెయిరీ ఉత్పత్తిదారుల సంఘ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ రాజేందర్‌రావు

పెగడపల్లి, ఏప్రిల్ 9 : పెగడపల్లి మండల కేంద్రంలో మంగళవారం పొన్నగుట్ట మల్లికార్జునస్వామి డెయిరీ ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయాన్ని జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ డెయిరీ ఉత్పత్తిదారుల సంఘం ద్వారా పాడి రైతులకు ప్రయోజనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ జమునస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు సంధి మల్లారెడ్డి, సంఘం అధ్యక్షుడు నెల్లి మల్లేశం, సభ్యులు బండారి బీరయ్య, ఎల్ సత్త య్య, రాములగౌడ్, అంజయ్య, అశోక్‌రెడ్డి, లత, రవి, స్వామి, రవీందర్, రాజ్‌కుమార్, రమేశ్, కొండల్‌రెడ్డి, నరేశ్, సత్యనారాయణరెడ్డి తదితరులున్నారు.

బీసీల ఐక్యతతోనే హక్కుల సాకారం

నియామక పత్రాలను అందజేస్తున్న జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు

మారుతీనగర్, ఏప్రిల్ 9 : బీసీల ఐక్యతతోనే హక్కులు సాకారమవుతాయని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మెట్‌పల్లి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి పట్టణ నూతన ప్రధాన కార్యదర్శిగా కలికోట శ్రీకాంత్, మహిళా సంఘ అధ్యక్షురాలిగా నేమూరి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా తప్పెట రజని, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బీమనాతి విజయ్, ఉపాధ్యక్షులుగా గుండవేని శేఖర్, బండారి రమేశ్, కార్యదర్శిగా మారం పెల్లి సదానందం, సంయుక్త కార్యదర్శులుగా శంబోజి వివేక్, పులిమామిడి తిరుమల్‌ను జిల్లా అధ్యక్షుడు నరేశ్ ఆదేశాలమేరకు నియమించి నియామక పత్రాలను అందజేశారు. వీరి ఎన్నికపై పలువురు బీసీ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మామిడి కొనుగోలు కేంద్రం ప్రారంభం

పోరుమల్లలో మామిడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రైతులు

మేడిపల్లి, ఏప్రిల్ 9 : మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో మంగళవారం 'పోరుమల్ల మ్యాంగో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్' ద్వారా మామిడి కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరికాయ కొట్టి రైతులు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధర పొందాలని చైర్మన్ కొంగరి సంజీవ్ సూచించారు. ఇక్కడ డైరెక్టర్లు తొటి తిరుపతిరెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాస్, నల్ల రాజు, బేతి అనిల్, జైపాల్ తిరుపతి, విగ్రో కంపెనీ ప్రతినిధులు, ఎఫ్‌పీవో సభ్యులు ఉన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి స్వప్నికకు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, ఏప్రిల్ 9 : క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఇదివరకు 45 మెడల్స్ సాధించి, వచ్చే నెల 5న హాంకాంగ్‌లో జరుగనున్న పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొననున్న ధర్మపురికి చెందిన రంగు విరంచి స్వప్నికకు రూ.2.50 లక్షల ఆర్థిక సాయాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ చేతులమీదుగా అందజేశారు. ధర్మపురి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగనబట్ల దినేశ్, ఇందారపు కిరణ్ మిత్రబృందం ఆధ్వర్యంలో రూ.2లక్షలు జమచేసి అందించగా, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ తనవంతుగా రూ.50వేలను మొత్తం రూ.2.50లక్షలను స్వప్నికకు అందజేశారు. అనంతరం స్వప్నికను సన్మానించారు. విప్ మాట్లాడుతూ, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తామని, స్వప్నిక అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.